# యువ వెలుగు

యువ వెలుగు - ప్రజల వెలుగు | PRGI:- TGTEL/26/A6429 | తెలుగు దిన పత్రిక

www.yuvavelugu.com | yuvaveluguepaper.com | yuvavelugu tv

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : పి.మహేష్ గౌడ్ సంపుటి : 1 సంచిక : 04 శనివారం, సెప్టెంబర్ 05, 2026, పేజీలు - 04 వెల: 3/-



యువ వెలుగు

తెలుగు దిన పత్రికలో పని చేయుటకు

రిపోర్టర్లు కావలెను

మండలం | నియోజకవర్గం | జిల్లా

వారీగా రిపోర్టర్లు కావలెను

మీ ప్రాంతంలో జరిగే వార్తలను మా పత్రికలో ప్రచురించడానికి అవకాశం.

సంప్రదించవలసిన నెంబర్

9908 502 602


## కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

# పర్యటన

● పలు అభివృద్ధి పనులు పరిశీలించిన సీఎం రేవంత్ ● హకీంపేట్ ఎడ్యుకేషన్ పనులపై ముఖ్యమంత్రి ఆరా



**హైదరాబాద్,సెప్టెంబర్ 4 :** కొడంగల్‌ను అభివృద్ధి బాట పట్టించేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆ దిశగా ముందుకెళు_న్నారు. అధికారులతో నిరంతర పర్యవేక్షణతోపాటు సీఎం సైతం వరుస పర్యటనలతో పనుల్లో జాప్యం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. మొదట నారాయణపేట జిల్లా మద్దూరు చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి నిర్మాణంలో ఉన్న డిగ్రీ కళాశాలను పరిశీలించారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా నిర్మాణాలు ఉండాలని అధికారులకు సూచించారు. నిర్ణీత గడువులోగా భవన నిర్మాణం పూర్తి చేయాలన్నారు. అక్కడి నుంచి సాం?ఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను పరిశీలించిన ముఖ్యమంత్రి నిర్మాణం పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మద్దూరులోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. పదేళ్ల క్రితం ప్రజల అవసరాల కోసం తన సొంత డబ్బులతో భూమిని సీఎం కొనుగోలు చేశారు. మిగతా2లో...

## విద్యార్థులను తీర్చిదిద్దడంలో

# టీచర్లదే కీలకపాత్ర

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 4 :** విద్యా ర్థులకు సరైన మార్గనిర్దేశం చేస్తూ వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆమె శుక్రవారం శు భాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయుల మార్గనిర్దేశం, మెంటార్‌షిప్ ద్వారా విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి, వారి వ్యక్తిత్వ వికాసానికి బలమైన మిగతా2లో...

## 6న ఎర్రవల్లిలో బీఆర్ఎస్ పార్టీ శాసన సభా పక్ష భేటీ

- పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సమావేశం




## కేసీఆర్ చాలా మంచోడు.. హుందాగా

# రిసీవ్ చేసుకునేవారు

- కొండా సురేఖ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్,సెప్టెంబర్ 4 :** మంత్రివర్గం నుంచి బర్తరఫ్‌కు గురైన కొండా సురేఖ వరుస ఇంటర్వ్యూలతో కాంగ్రెస్ సర్కార్‌పై, పార్టీ అంతర్గత పరిణామాలపై సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ ప్రముఖ మీడియా ఛానల్‌కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ఆమె ప్రశంసల వర్షం కురిపించడం... ఇప్పుడు తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర ఆసక్తిని రేకెత్తిస్తోంది. గతంలో బీఆర్ఎస్‌లో ఉన్న సమయంలో కేసీఆర్ వ్యవహారశైలి ఎలా ఉండేదన్న ప్రశ్నకు సురేఖ స్పందిస్తూ... "కేసీఆర్ గారు చాలా మంచి వ్యక్తి. తమను ఎప్పుడు కలిసినా ఎంతో గౌరవంగా, హుందాగా రిసీవ్ చేసుకునేవారు" అని కొనియా డారు. బీఆర్ఎస్ పార్టీలో మిగతా2లో...

## హద్దులు దాటితే ఎవరిపైనైనా

# చర్యలు తప్పవు

- సురేఖ తొలగింపుపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్






## కేటీఆర్‌కు మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఆహ్వానం

- లక్సెంబర్గ్ వెంచర్ డేస్-2026లో కీలకోపన్యాసానికి పిలుపు

**హైదరాబాద్,సెప్టెంబర్ 4 :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ వేదిక నుంచి ఆహ్వానం అందింది. యూరప్‌లో స్టార్టప్‌లు, వెంచర్ క్యాపిటల్, పెట్టుబడుల రంగాలకు సంబంధించిన ప్రముఖ మిగతా2లో...

## జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం

# విజయవంతం

జియోసింక్రోనస్ కక్ష్యలోకి దేశ మొట్టమొదటి ఇమేజింగ్ శాటిలైట్



**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 4 :** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ-ఇస్రో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ఇస్రో ప్రయోగించిన జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయ వంతమైంది. దేశంలోనే తొలిసారి జియో-ఆర్బిట్ కోసం ఉద్దేశించిన అత్యాధునిక ఎర్త్ అబ్జర్వేషన్ ఉపగ్రహం జూరా-05ను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. వ్యవసాయం, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో రియల్ టైమ్ ఇమేజరీ అందించడంలో ఈ ఉపగ్రహం ఎంతో కీలకం కానుంది. రెండో లాంచ్ ప్యాడ్ నుంచి వేకువ జామున 2గంటల 55నిమిషాలకు జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 రాకెట్ అత్యాధునిక భూ పరిశీలన ఉపగ్రహం జూరా-05ను నింగిలోకి మోసుకెళ్లింది. సబ్-జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టింది. సుమారు 8నెలల విరామం తర్వాత ఇస్రో ఈ మిషన్‌ను చేపట్టింది. జీఎస్ఎల్‌వీ సిరీస్‌లో ఇది 19వ రాకెట్ ప్రయోగం. 2,268 కిలోల మిగతా2లో...

## ఢిల్లీలో కుండపోత వర్షం

● జలమయమైన విమానాశ్రయం ● విమాన సేవలకు తీవ్ర అంతరాయం




## కొండా సురేఖను

# తొలగించారు..

- పొంగులేటి సంగతి ఏమిటి?:

- బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు



# జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం

(మొదటి పేజీ తరువాయి)

బరువు ఉన్న -05 ఉపగ్రహం సరిహద్దు ప్రాంతాలను వేగంగా, స్పష్టంగా కెమెరాలతో పరిశీలించనుంది. తుపానులు వరదలు, భూకంపాలను నిమిషాల వ్యవధిలోనే గుర్తించనుంది. ప్రకృతి విపత్తులపై ముందస్తు హెచ్చరికలను జారీ చేయనుంది. పంటల ఆరోగ్యం, భూ వినియోగంలో మార్పులను పరిశీలించనుంది. దేశ రక్షణరంగంలో ఈ ఉపగ్రహం కీలకం కానుంది. సరిహద్దుల సమాచారాన్ని రియల్ టైమ్‌లో సేకరించనుంది. వరుసగా ఎదురైన వైఫల్యాల తర్వాత ఇస్రో సాధించిన ఈ విజయం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటివరకు చేపట్టిన 18 ప్రయోగాల్లో ఈ రాకెట్ 6సార్లు పూర్తిస్థాయి విజయాన్ని నమోదుచేయలేకపోయింది. 2021లో మిషన్ ప్రయోగం 307సెకన్ల తర్వాత క్రయోజెనిక్ అప్పర్ స్టేజ్‌లో తలెత్తిన సాంకేతిక లోపంతో విఫలమైంది. దానికి ప్రత్యామ్నాయంగా ఈ మిషన్‌ను విజయవంతంగా చేపట్టారు. అంతకుముందు ఈ ఏడాది జనవరి 12న 16ఉపగ్రహాలతో ప్రయోగించిన రాకెట్ కీలకమైన మూడోదశలో తలెత్తిన లోపం కారణంగా నిర్దేశిత కక్ష్యలోకి చేరలేకపోయింది. 2025 మే నెలలో చేసిన గూాం-జ 61 ప్రయోగం కూడా మోటార్ కేస్‌లో ప్రెజర్ సమస్యల వల్ల సక్సెస్ కాలేదు. ఈ నేపథ్యంలో ఇస్రో సుదీర్ఘ విరామం తర్వాత జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం చేసింది. మరోవైపు ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా తొలి మానవరహిత మిషన్‌ను ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రయోగించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎ.నారాయణన్ వెల్లడించారు. దీనికోసం వివిధ పరిశ్రమలు, ఇతర సంస్థలతో కలిసి ఇస్రో బృందం అత్యంత ప్రణాళికాబద్ధంగా, ముమ్మరంగా పనిచేస్తోందని తెలిపారు. ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టాక ఇస్రో ఛైర్మన్ శాస్త్రవేత్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈఓఎస్-05 ప్రయోగం ద్వారా ఇస్రో తొలి విజయాన్ని నమోదు చేసిందని పేర్కొన్న ఆయన, కష్టానికి దక్కే ప్రతిఫలం మరింత కష్టపడటమేనని ఉద్ఘాటించారు. దేశ బహుళ అవసరాల నిమిత్తం భూమిని నిశితంగా పరిశీలించేందుకు 36,000 కి.మీ.లు జియో సింక్రనస్ ప్లాట్‌ఫామ్‌లో ఉంచుతున్న మొట్టమొదటి ఉపగ్రహం ఇదే కావడం విశేషమని అన్నారు. జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ద్వారా ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించడంపై కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ 'ఎక్స్' వేదికగా ఇస్రో బృందానికి అభినందనలు తెలిపారు. 'అంతరిక్ష రంగంలో భారత్ సాధించిన మరో అతిపెద్ద పేలోడ్ ఇది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో భారతదేశ అంతరిక్ష సామర్థ్యాలు సరికొత్త శిఖరాలకు చేరుకుంటున్నాయి. ప్రపంచ అంతరిక్ష శక్తిగా మన

# కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

అదే స్థలంలో ఇప్పుడు సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నారు. ఆనాడు ముందుకొచ్చి భూములు ఇచ్చిన రైతులను గుర్తించి ప్రతీ కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. దౌలతాబాద్ మండలం గోకఫసల్వాద్ చేరుకున్న సీఎం నిర్మాణంలో ఉన్న బీసీ వెల్ఫేర్ స్కూల్ నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణ పనులపై అధికారులను ఆరా తీశారు. అనంతరం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేట్‌లో ఎడ్యుకేషన్ హబ్‌కు సీఎం వెళ్లారు. ఒక్కో ప్రాజెక్టు పనుల్లో పురోగతిపై ఆరా తీశారు. యంగ్ ఇండియా స్కూల్, ప్రభుత్వ మెడికల్ నర్సింగ్ స్కూల్ ఫిజియో థెరపీ, పారామెడికల్ కాలేజీల నిర్మాణాల వద్ద కలియ తిరుగుతూ వివరాలు తెలుసుకున్నారు. వర్షాల సమయంలో నీరు నిలవకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్?ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి ల్యాండ్ స్కేపింగ్ పనులకు వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. 430 పడకల ఆస్పత్రి పనులపై అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. సమన్వయంతో పనులు చేయించాలని నాణ్యత, సాంకేతిక అంశాలు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. వర్షపు నీరు నిల్వకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్ ఏర్పాటు చేయాలని ల్యాండ్ స్కేపింగ్ పనులకు వాడాలని సీఎం సూచించారు. అనంతరం కొండగల్ నియోజవర్గ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.నారాయణపేట, వికారాబాద్ జిల్లాల్లో పర్యటనల అనంతరం రోడ్డు మార్గాన కొడంగల్ నివాసానికి చేరుకుని రాత్రికి అక్కడే సీఎం బస చేయనున్నారు. రేపు కొడంగల్‌లో ప్రభుత్వాసుపత్రి ఆర్? అండ్ బీ గెస్ట్ హౌస్‌ను ప్రారంభించనున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో

# హద్దులు దాటితే ఎవరిపైనైనా చర్యలు తప్పవు

**హైదరాబాద్,సెప్టెంబర్ 4 :** తెలం గాణ మంత్రివర్గం నుంచి కొండా సురేఖను తొలగి ంచడంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఈ నిర్ణయం బాధ కలిగించేదే అయినా, పార్టీ క్రమశిక్షణే అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, అధిష్ఠానం కఠిన చర్యలు తీసుకుం టుందని తేల్చిచెప్పారు. శుక్రవారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. కొండా సురేఖ కుమార్తె సుస్మిత పార్టీపై చేసిన తీవ్ర వ్యాఖ్యలను సురేఖ వెంటనే ఖండించకపోవడాన్ని ఏఐసీసీ చాలా తీవ్రంగా పరిగణించిందని మహేశ్ గౌడ్ తెలిపారు.

ఆమె వైఖరి అభ్యంతరకరంగా ఉం దని, అందుకే క్రమశిక్షణ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధా రంగా అధిష్ఠానం ఈ చర్యలు తీసుకుందని వివరిం చారు. పార్టీలో ఏవైనా సమస్యలు ఉంటే చర్చించడానికి పీసీసీ అధ్యక్షుడు, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్, ప్రధాన కార్యదర్శి వంటి అనేక అంతర్గత వేదికలు ఉన్నాయని గుర్తుచేశారు.

వాటిని కాదని బహిరంగంగా మీడియాతో మాట్లాడటాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు. "కాంగ్రెస్ పార్టీలో ఏ నాయకుడైనా మాట్లాడేటప్పుడు హద్దులు దాటితే చర్యలు తప్పవు" అని ఆయన అన్నారు. అయితే, కొండా సురేఖ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఆమె పార్టీలో ఉంటే భవిష్యత్తులో తప్పకుండా అవకాశాలు లభిస్తా యని సూచనప్రాయంగా చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎవరినీ రాజకీయంగా బ్లాక్‌మెయిల్ చేయాల్సిన అవసరం లేదని మహేశ్ గౌడ్ స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా పార్టీ బీసీలకు ప్రాధాన్యత ఇస్తుందని ఆయన హామీ ఇచ్చారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యేగా ఉన్న కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడం తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే.



# కేటీఆర్‌కు మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఆహ్వానం

(మొదటి పేజీ తరువాయి)

కార్యక్రమం లక్సెంబర్గ్ వెంచర్ డేస్-2026లో కీలకోపన్యాసం చేయాలని నిర్వాహకులు కేటీఆర్‌ను ఆహ్వానించారు. లక్సెంబర్గ్‌లో అక్టోబర్ 14, 15 తేదీల్లో జరిగే ఈ కార్యక్రమానికి తరఫున ఆహ్వానం అందింది. ఆసియా, యూరప్ దేశాల్లో పెట్టుబడుల విధానాలు ఎలా భిన్నంగా ఉంటాయి? పెట్టుబడిదారుల రిస్క్ తీసుకునే ధోరణి, స్టార్టప్ వ్యవస్థాపకుల అంచనాలు, పెట్టుబడి అవకాశాలు, అంతర్జాతీయ భాగస్వామ్యం వంటి అంశాలపై ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక సెషన్‌లో కేటీఆర్ మాట్లాడాలని నిర్వాహకులు కోరారు. భారత్‌ను అంతర్జాతీయ పెట్టుబడి, ఆవిష్కరణ వ్యవస్థలతో అనుసంధానించడంలో కేటీఆర్‌కు ఉన్న అనుభవం యూరప్‌లోని పెట్టుబడిదారులు, స్టార్టప్ వ్యవస్థాపకులకు ఉపయోగపడుతుందని తమ ఆహ్వానంలో నిర్వాహకులు పేర్కొన్నారు. భారత్, ఇతర అంతర్జాతీయ మార్కెట్ల మధ్య పెట్టుబడి సంబంధాలను పెంపొందించడంలో ఆయన దృక్పథం కీలకమని వారు అభిప్రాయపడ్డారు. యూరప్‌లోని ప్రముఖ పెట్టుబడిదారులు, వెంచర్ క్యాపిటల్ సంస్థలు, స్టార్టప్ వ్యవస్థాపకులు, విధాన నిర్ణేతలు పాల్గొనే ఈ కార్యక్రమం స్టార్టప్ ఫైనాన్సింగ్, వ్యాపార వృద్ధిపై ప్రధానంగా దృష్టి సారిస్తుంది. గత ఏడాది జరిగిన లక్సెంబర్గ్ వెంచర్ డేస్‌కు 28 దేశాల నుంచి 3,400 మంది ప్రతినిధులు హాజరయ్యారు. వారిలో 300 మందికిపైగా పెట్టుబడిదారులు, 110 వెంచర్ క్యాపిటల్ ఫండ్ల ప్రతినిధులు ఉన్నారు యూరప్‌కు చెందిన పలు ప్రముఖ వెంచర్ క్యాపిటల్ సంస్థలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయి.

# తెలంగాణలో కొత్తగా చేయూత పించన్లు

- ఈ నెల 15 వరకు దరఖాస్తులు స్వీకరణ



**హైదరాబాద్,సెప్టెంబర్ 4 :** తెలంగాణ ప్రభుత్వం చేయూత పింఛన్ల దరఖాస్తులకు సంబంధించి మరో కీలక నిర్ణయం తీసుకుంది. దరఖాస్తు సమయంలో అవసరమైన ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో లేకపోయినా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని అధికారులు క్లారిటీ ఇచ్చారు. ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తుల పరిశీలన సమయంలో మాత్రం కచ్చితంగా సమర్పించాలని సూచించారు. గీత కార్మికులకు ఆబ్కారీశాఖ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ధ్రువీకరణ పత్రం లేకున్నా ఆధార్, రేషన్‌కార్డులతో దరఖాస్తు చేసుకోవచ్చు.ఒంటరి మహిళలకు తహసీల్దారు ధ్రువీకరణ పత్రం కావాలి.. దివ్యాంగులకు సదరం, యూడీఐడీ, చేనేత కార్మికులకు సంబంధిత శాఖ ఏడీ ధ్రువీకరణ పత్రం ఉండాలి. దరఖాస్తు సమయంలో ఈ ధ్రువీకరణ పత్రం లేకపోయినా పర్లేదని.. పరిశీలన సమయంలో మాత్రం సమర్పించాలని సూచించారు. గతంలో పింఛన్లు వచ్చి, ఆ తర్వాత ఆయా కారణాలతో ఆగిపోయిన వారు కూడా కొత్తగా దరఖాస్తు చేసుకోవచ్చని క్లారిటీ ఇచ్చారు. పరిశీలన సమయంలో మాత్రం ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం చేయూత పింఛన్ల దరఖాస్తుల గడువును కూడా పొడిగించిన సంగతి తెలిసిందే. వాస్తవానికి జులై 31తోనే గడువు ముగిసింది.. కానీ సెప్టెంబర్ 15 వరకు గడువు పొడిగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దరఖాస్తు చేయని చాలామంది ఉన్నారు.. వారి అభ్యర్థన మేరకు గడువు పొడిగించారు. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో కొత్తగా 2.50 లక్షల మందికి కొత్త పింఛన్లు ఇవ్వాలని నిర్ణయించింది. చేయూత పథకం కింద కొత్త సామాజిక పింఛన్ల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఆగస్టు 9వ తేదీ నుంచి 5 కేటగిరిల్లో దరఖాస్తులు తీసుకుంటున్నారు. గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి ఎంపిక ప్రక్రియను పంచాయతీ కార్యదర్శులు, పట్టణాలు, నగరాల్లో బిల్ కలెక్టర్లు నిర్వహిస్తారు. రాష్ట్రంలో చేయూత పథకం కింద కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఆగస్టు 30 వరకు మొత్తం 4.34 లక్షల మంది తమ పేర్లను నమోదు చేసుకున్నారు. వీరిలో అత్యధికంగా 2.64 లక్షల మంది వితంతువుల నుంచి దరఖాస్తులు వచ్చాయి. అయితే ప్రభుత్వం గడువు పెంచడంతో మరో 50వేలకుపైగా దరఖాస్తులు వస్తాయని అచంనా వేస్తున్నారు,

# విద్యార్థులను తీర్చిదిద్దడంలో టీచర్లదే కీలకపాత్ర

(మొదటి పేజీ తరువాయి)

పునాది వేయవచ్చని రాష్ట్రపతి పేర్కొన్నారు. అంకితభావంతో, శ్రద్ధతో పనిచేసే ఉపాధ్యాయుడు ప్రతి విద్యార్థిలోని ప్రత్యేక సామర్థ్యాన్ని గుర్తించి, వారిలో స్ఫూర్తిని నింపడంతో పాటు అత్యుత్తమ ప్రతిభను కనబరిచేలా ప్రోత్సహించగలరని ఆమె అన్నారు.ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు తమ జ్ఞానాన్ని నవీకరించుకోవాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించాలని, వినూత్న బోధనా పద్ధతులను అనుసరించాలని ముర్ము సూచించారు. విద్యార్థుల్లో స్వతంత్ర ఆలోచనా విధానాన్ని పెంపొందించడంతో పాటు ప్రశ్నించే, విషయాలను లోతుగా తెలుసుకోవాలనే ఆసక్తిని ప్రోత్సహించడం ఎంతో ముఖ్యమని ఆమె చెప్పారు. భారత మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఏటా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు.

# ఢిల్లీలో కుండపోత వర్షం

**న్యూఢిల్లీ,సెప్టెంబర్ 4** దేశ రాజధాని ఢిల్లీని శుక్రవారం భారీ వర్షం ముంచెత్తింది. ఈ కుండపోత వర్షం కారణంగా ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం జలమయమైంది. దీంతో విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వందలాది విమానాలు ఆలస్యంగా నడుస్తుండగా, పలు విమానాలను ఇతర నగరాలకు దారి మళ్లించారు. వివరాల్లోకి వెళితే, శుక్రవారం మధ్యాహ్నం నుంచి ఢిల్లీలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. దీంతో ఎయిర్‌పోర్ట్ ప్రాంగణంలోని పలు ప్రాంతాలు నీటితో నిండిపోయాయి. ఈ ప్రభావంతో మధ్యాహ్నం 3:30 నుంచి 4:30 గంటల మధ్యలో దాదాపు తొమ్మిది విమానాలను దారి మళ్లించారు. వీటిలో నాలుగు విమానాలను జైపూర్‌కు, మరో నాలుగు లక్నోకు, ఒకటి అహ్మదాబాద్‌కు మళ్లించినట్లు అధికారులు తెలిపారు. ఫ్లైట్‌రాడార్24 డేటా ప్రకారం, 400కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. దేశంలోనే అత్యంత రద్దీగా ఉండే ఈ విమానాశ్రయంలో రోజుకు 1,300కు పైగా విమానాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రతికూల వాతావరణం కారణంగా ఢిల్లీ విమాన సర్వీసులపై ప్రభావం పడిందని ఇండిగో, ఎయిర్ ఇండియా సంస్థలు వేర్వేరుగా ప్రకటించాయి. ప్రయాణికులు ఎయిర్‌పోర్ట్‌కు బయలుదేరే ముందు తమ ఫ్లైట్ స్టేటస్‌ను తప్పనిసరిగా చెక్ చేసుకోవాలని సూచించాయి. రోడ్లపై నెమ్మదిగా ప్రయాణం సాగుతున్నందున, ప్రయాణానికి అదనపు సమయం కేటాయించుకోవాలని ఇండిగో కోరింది. ఎయిర్‌పోర్ట్‌లో కార్యకలాపాలపై ప్రభావం పడిందని, తాజా సమాచారం కోసం ప్రయాణికులు సంబంధిత విమానయాన సంస్థలను సంప్రదించాలని ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ యాజమాన్యం విజ్ఞప్తి (జీఎంఆర్) చేసింది. నీటిని తొలగించడానికి తమ సిబ్బంది పనిచేస్తున్నారని తెలిపింది. మరోవైపు, భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ఢిల్లీకి 'రెడ్ అలర్ట్' జారీ చేసింది. సాయంత్రం వరకు ఉరుములు, మెరుపులతో కూడిన తీవ్ర వర్షపాతం నమోదవుతుందని హెచ్చరించింది. ఈ ఆకస్మిక పరిణామంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# కొండా సురేఖను తొలగించారు

**హైదరాబాద్,సెప్టెంబర్ 4 :**తనను వ్యక్తిగతంగా విమర్శించారనే కారణంతోనే కొండా సురేఖను సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేశారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు ఆరోపించారు. సురేఖపై చర్యలు తీసుకున్న రేవంత్... 22ఏ నిషేధిత భూముల పేరిట రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది ప్రజలను, రైతులను పట్టి పీడిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. రేవంత్ రెడ్డికి, పొంగులేటికి మధ్య ఉన్న రహస్య ఒప్పందం ఏమిటో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. పేదల పట్టా భూములను ఆదరాబాదరాగా నిషేధిత జాబితాలో చేర్చి తీవ్ర ఇబ్బందులకు గురిచేసిన పొంగులేటిని అసెంబ్లీకి రాకుండా నిషేధించాలని డిమాండ్ చేశారు. సూర్యుడి చుట్టూ భూమి తిరిగితే... కాంగ్రెస్ పాలనలో భూముల చుట్టూనే రేవంత్ రెడ్డి తిరుగుతున్నారని హరీశ్ రావు ధ్వజమె త్తారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు కూడా 22ఏ పరిధిలోనే ఉందని, తన ఇల్లు జాబితాలో పడగానే రాత్రికి రాత్రే ఆంక్షలు తొలగించుకున్న రేవంత్ రెడ్డి... పేద ప్రజల భూములకు వచ్చేసరికి ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. ఒక్క కాగజ్‌నగర్‌లోనే ఏకంగా 42,867 ఎకరాల రైతుల పట్టా భూములను 22ఏ జాబితాలో బందీ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిషేధిత జాబితా లోని పేదల భూ ములను విడుదల చేయాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులతో కలిసి అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. భూ సమ స్యలపై ప్రశ్ని స్తున్న రైతులను కబ్జాదారులు అని సంబోధిస్తూ అవ మానించిన రేవంత్ రెడ్డి తక్షణమే బేషరతుగా క్షమాపణ చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. భూములు 22ఏ జాబితాలోకి వెళ్లడంతో బ్యాం కు లు రుణాలు ఇవ్వకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నాయని మండిపడ్డారు. ఇది ఇందిరమ్మ రాజ్యమా లేక కబ్జాల రాజ్యమా అని నిలదీశారు.

# 6న ఎర్రవల్లిలో బీఆర్ఎస్ పార్టీ శాసన సభా పక్ష భేటీ

- పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన సమావేశం

**హైదరాబాద్,సెప్టెంబర్ 4 :**07 నుంచి రాష్ట్ర శాసన సభ సమావేశాలు ప్రారంభం కానున్ననేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ శాసన సభా పక్ష సమావేశం నిర్వహించాలని పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 06 న ఎర్రవల్లి నివాసంలో మధ్యాహ్నం 1 గంటకు లంచ్ అనంతరం 2 గంటలకు పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులతో కూడిన సంయుక్త సమావేశం జరగనున్నది. ఈ సమావేశానికి హాజరుకావాలని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సూచించారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే అంశాలపై సుదీర్ఘంగా చర్చించి పార్టీ శ్రేణులకు కేసీఆర్ దిశా నిర్దేశం చేయనున్నారు.

# కేసీఆర్ చాలా మంచోడు.. హుందాగా రిసీవ్ చేసుకునేవారు

(మొదటి పేజీ తరువాయి)

పనిచేసినన్ని రోజులు కేసీఆర్‌తో తమకు ఎలాంటి విభేదాలు రాలేదని స్పష్టం చేశారు. తమ కుటుంబం అడిగిన వెంటనే కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. నాడు కొండా మురళికి ఎమ్మెల్సీ పీఠం దక్కకుండా పార్టీలోని కడియం శ్రీహరి వంటి కొందరు సీనియర్ నేతలు అడ్డుకునేందుకు తీవ్రంగా ప్రయత్నించారని, కానీ కేసీఆర్ స్వయంగా జోక్యం చేసుకుని మిగిలిన వారి నామినేషన్లను ఉపసంహరింపజేసి మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యేలా చూశారని వెల్లడించారు. కాంగ్రెస్ నుంచి తీవ్ర అసంతృప్తితో, బర్తరఫ్ వేటుతో బయటకు వచ్చిన కొండా సురేఖ.. కేసీఆర్ పాలనను, ఆయన వ్యక్తిత్వాన్ని పొగడ్తలతో ముంచెత్తడం వెనుక రాజకీయ ప్రాధాన్యత ఉందనే విశ్లేషణలు మొదలయ్యాయి. కేసీఆర్‌పై సురేఖ చేసిన సానుకూల వ్యాఖ్యల నేపథ్యంలో కొండా దంపతులు కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పి... బీఆర్ఎస్‌లో చేరే అవకాశం ఉందా? అనే ప్రచారం జోరందుకుంది.

# జుక్కల్ చౌరస్తా వద్ద బస్సు ప్రమాదం

**జుక్కల్,సెప్టెంబర్ 4 :** జుక్కల్ చౌరస్తాలో వద్ద బస్సు ప్రమాదానికి గురైతంది. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ మృతి చెందగా, మరో 12 మంది గాయపడ్డారు. ప్రమాద సమా చారం అందుకున్న వెంటనే జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు బిచ్కుంద ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసు కున్నారు. గాయపడిన వారిలో ఒకరికి తలకు తీవ్ర గాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన క్షతగాత్రులకు బిచ్కుంద ఆసు పత్రిలో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధి కారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు.

# కొండా సురేఖ రాజకీయ ప్రస్థానం: వైఎస్ కోసం పదవి త్యాగం.. రేవంత్ సర్కారులో పదవికి ఎసరు



హైదరాబాద్ :రాజకీయాల్లో విజయాల కంటే వివాదాలతోనే ఎక్కువగా వార్తల్లో నిలిచే నేతగా కొండా సురేఖ రాజకీయ ప్రయాణం సాగింది. మూడు దశా బ్దాల రాజకీయ జీవితంలో పార్టీ మార్పులు, సం చలన నిర్ణయాలు, వివాదాస్పద వ్యాఖ్యలతో ఆమె నిత్యం వార్తల్లోని వ్యక్తిగా మారారు. తాజా గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆమె కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యల వివాదం చిలికి చిలికి గాలివానగా మారి, చివరికి ఆమె మంత్రి పదవి కోల్పోయే పరిస్థితికి దారితీసింది. ఈ నేపథ్య ంలో, 1995లో ఎంపీపీగా మొదలైన ఆమె రాజకీయ ప్రస్థానంలోని ప్రధాన మలు పులు, వివాదాలు మరోసారి చర్చనీయాం శమయ్యాయి. వైఎస్ విధేయురాలిగా. జగన్ సైనికురాలిగా..కొండా మురళి తొలుత పీపుల్స్ వార్ గ్రూపులో పనిచేసి, ఆ తర్వాత రాజకీ యాల్లోకి వచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన కొండా దంపతులు, దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి అత్యంత సన్నిహితులుగా, ముఖ్య అనుచరులుగా పేరు తెచ్చుకున్నారు. ఆ విధేయతకు గుర్తింపుగా 2009లో వైఎస్ఆర్ ప్రభుత్వంలో కొండా సురేఖకు మంత్రి పదవి లభించింది. వైఎస్ఆర్ ఆకస్మిక మరణం తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. వైఎస్ జగన్ కాంగ్రెస్ అధిష్ఠానంతో విభేదించినప్పుడు, రోశయ్య కేబినెట్‌లో మంత్రిగా ఉన్న సురేఖ, జగన్‌కు మద్దతుగా తన పదవికి రాజీనామా చేసి సంచలనం సృష్టించారు. అంతేకాకుండా, ఎమ్మెల్యే పదవిని కూడా త్యజించి ఉప ఎన్నికలకు వెళ్ళి ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆమె, జగన్ ఓదార్పు యాత్ర సందర్భ ంగా మహబూ బాబాద్ (మానుకోట)లో తెలంగాణ ఉద్యమకా రుల నుంచి తీవ్ర వ్యతిరేకతను, నిరసనలను ఎదుర్కొ న్నారు. పార్టీలు మారినా వీడని వివాదాలుతెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కొండా దంపతులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కానీ అక్కడ ఇమడలేక, ఆ పార్టీ నాయకత్వంపై విమర్శలు చేసి బయటకు వచ్చారు. 2018 ఎన్నికల సమయంలో తిరిగి కాంగ్రెస్ గూటికి చేరారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా ఉమ్మడి వరంగల్ జిల్లా రాజకీయాల్లో కొండా కుటుంబం నిత్యం వివాదాలతో వార్తల్లో నిలిచింది. మంత్రిగా ఉన్నప్పటికీ, సహచర ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కడియం శ్రీహరి వంటి నేతలతో ఆధిపత్య పోరు నడిపారు. ఈ గొడవలు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీకి ఫిర్యాదుల వరకు వెళ్లాయి. గతంలో సినీ నటుడు నాగార్జున కుటుంబాన్ని ఉద్దేశించి ఆమె చేసిన వ్యాఖ్యలు కోర్టు కేసుల వరకు దారితీశాయి. జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితోనూ ఆమెకు సఖ్యత లేదనే ప్రచారం జరిగింది. ఒత్తిడి వ్యూహం బెడిసికొట్టిందా? తన భర్త కొండా మురళికి ఎమ్మెల్సీ, కుమార్తె సుస్మితకు పరకాల అసెంబ్లీ సీటు కోసం కొండా సురేఖ తీవ్రంగా ఒత్తిడి చేసినట్టు కాంగ్రెస్ వర్గాల్లో చర్చ నడిచింది. ఈ క్రమం లోనే ఆమె కుమార్తె సుస్మిత నేరుగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేయడం వివాదాన్ని మరింత పెద్దది చేసింది. కుమార్తె వ్యాఖ్యలను ఖండించకపోవ డం, పార్టీకి నిరంతరం తలనొప్పిగా మారు తున్న కొండా కుటుంబంపై చర్యలు తీసుకోవ డానికి అధిష్ఠానానికి ఒక అవకాశంగా మారిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నా రు. చివరకు సురేఖ ప్రయోగించిన బీసీ కార్డు కూడా ఆమె పదవిని కాపాడలేకపోయింది. మొత్తం మీద, ఒత్తిడి రాజకీయాలు, వివాదా స్పద వైఖరే ఆమె మంత్రి పదవిని దూరం చేశాయన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది.

## తెలంగాణలో భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలి.. జనసేన డిమాండ్




**హైదరాబాద్, సెప్టెంబర్ 4:** 22ఏ నిషేధిత భూముల అంశంపై జనసేన ఆధ్వర్యంలో నగరంలోని ఇందిరాపార్క్ వద్ద నిరసన దీక్ష చేపట్టారు. 22ఏ జాబితాలో భూములు చేరడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులతో కలిసి జనసైనికులు ఈ దీక్షలో పాల్గొన్నారు. ప్రజల ఆస్తులకు రక్షణ కల్పించడంతో పాటు.. భూముల రికార్డుల్లో ఉన్న సమస్యలను ప్రభుత్వం పారదర్శకంగా పరిష్కరించాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. 22ఏ భూముల సమస్యకు తాత్కాలిక చర్యలతో కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జనసేన నేతలు ప్రభుత్వాన్ని కోరారు. ప్రైవేటు ఆస్తులను నిషేధిత జాబితాలో చేర్చిన అధికారులపై విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూముల యజమానుల సమస్యలను ప్రభుత్వం నేరుగా విని.. ప్రతి కేసును పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. 22ఏ జాబితాలో ఉన్న భూములపై స్పష్టమైన విధానం ప్రకటించి.. అర్హులైన భూ యజమానులకు హక్కులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇందిరాపార్క్ వద్ద జరిగిన నిరసన దీక్షకు పెద్ద సంఖ్యలో జనసైనికులు, 22ఏ బాధితులు హాజరై ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 22ఏ భూముల అంశంపై స్పష్టమైన ప్రకటన చేయాలని.. బాధితుల సమస్యలను పరిష్కరించే దిశగా తక్షణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## కాంగ్రెస్‌లో ఎక్కడా వర్గ పోరు లేదు



మంచిర్యాల, సెప్టెంబర్ 4, : కాంగ్రెస్‌లో ఎక్కడా వర్గ పోరు లేదని తెలంగాణ మంత్రి వివేక్ వెంకటస్వామివ్యాఖ్యానించారు. నేతలు అందరం కాంగ్రెస్ బలోపేతం కోసమే పని చేస్తున్నామని పేర్కొన్నారు.(శుక్రవారం) మంచిర్యాలలో పర్యటించి, పలు కార్యక్రమాల్లో మంత్రి వివేక్ వెంకటస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. వేయి రోజుల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి పనులు చేసిందని తెలిపారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేక పోయిన తాము ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. 22ఏ భూముల సమస్య గత బీఆర్ఎస్ ప్రభుత్వ పుణ్యమేనని, ఆ జీవోను పున: పరిశీలన చేస్తున్నామని వెల్లడించారు. రైతులకు ఇబ్బందులు ఎదురైతే పరిష్కరిస్తామని మా టిచ్చారు. బీఆర్ఎస్ పాలనలో ఏం జరిగిందో ప్రజలందరికీ తెలుసునని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిందని అన్నారు. ఈ ప్రాజెక్ట్ ఎందుకు కుగిందనే విష యంపై హరీశ్‌రావు ప్రజలకు సమాధానం చెప్పాలని వివేక్ వెంకటస్వామి డిమాండ్ చేశారు.

# ఆర్టీసీకి కాసుల పంట.రాఖీ రద్దీతో వరంగల్ రీజియన్‌కు రూ.17.10 కోట్ల ఆదాయం




హనుమకొండ: రాఖీ పండుగ వరంగల్ రీజియన్ ఆర్టీసీకి కాసుల వర్షం కురిపించింది. పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికుల రద్దీ పెరగడంతో ఆర్టీసీ ప్రత్యేక సర్వీసులను పెద్ద సంఖ్యలో నడిపింది. ఆగస్టు 26 నుంచి 31 వరకు ఆరు రోజుల పాటు నిర్వహించిన ప్రత్యేక రవాణా ద్వారా వరంగల్ రీజియన్ పరిధిలోని 9 డిపోలను కలిపి రూ.17కోట్ల 10లక్షల 61వేయి 98 ఆదాయాన్ని ఆర్జించాయి. ఆరు రోజుల్లో మొత్తం బస్సులు 24,99,032 కిలోమీటర్లు తిరిగినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. రాఖీ పండుగకు ముందు నుంచే ప్రయాణికుల రద్దీని అంచనా వేసిన అధికారులు అం దుకు అనుగుణంగా బస్సులను అందుబాటులో ఉంచడంతో ఆదా యం గణనీయంగా పెరిగినట్లు తెలిపారు. వరంగల్-2 డిపోకు అగ్రస్థానం..రాఖీరద్దీని సొమ్ము చేసుకోవడంలో వరంగల్-2 డిపో ముందంజలో నిలిచింది. ఆరు రోజుల వ్యవధిలో వరంగల్-2 డిపో బస్సులు 3లక్షల 84వేల 841 కిలోమీటర్లు ప్రయాణించి రూ.2కోట్ల 58లక్షల 56వేల 976 ఆదాయాన్ని సాధించాయి. మొత్తం రీజియన్ ఆదాయంలో అత్యధిక వాటాను ఈ డిపోనే నమోదుచేసింది. వరంగల్-1 డిపోలో బస్సులు 4లక్షల 10వేల 088 కిలోమీటర్లు ప్రయాణించగా రూ.2కోట్ల 38లక్షల 20వేల 190 ఆదాయం సమకూరినట్లు తెలిపారు. హనుమ కొండ డిపో 3లక్షల 39వేల 012 కిలోమీటర్ల మేరకు బస్సులు ప్రయాణించగా రూ.2 కోట్ల 29లక్షల 24వేల 173 ఆదాయం సమకూర్చి ంది. తొర్రూరు డిపోలోని బస్సులు 2లక్షల 63వేల 423 కిలోమీటర్లు ప్రయాణించగా రూ.2కోట్ల 4ల క్షల 3వేల547 ఆదాయం సమ కూరింది. జన గామ డిపోలోని బస్సులు 2లక్షల 89వేల 757 కిలోమీటర్లకు గాను రూ.2కోట్ల 1లక్ష 81వేయి 709 ఆదాయం, భూపాలపల్లి డిపోకు చెందిన బస్సులు 2లక్షల 43వేల756 కిలోమీటర్లకు గాను రూ.1కోటి 79లక్షల 16వేల 857 ఆదాయం,నర్సంపేట డిపోకు చెందిన బస్సులు 2లక్షల 13వేల 106 కిలోమీ టర్లు ప్రయాణించగా రూ.1కోటి 50లక్షల 12వేల 390 ఆదాయం, పరకాల డిపోకు చెందిన బస్సులు 1లక్షా 85వేల 244 కిలోమీటర్లకు గాను రూ.1కోటి 32లక్షల 71వేయి 529 ఆదాయం, మహబూబాబాద్ డిపోకు చెందిన బస్సులు 1లక్షా 69వేల 785 కిలోమీటర్లకు గాను రూ.1కోటి 16లక్షల 73వేల 727 ఆదాయం సమకూరినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు.ప్రణాళికతో పెరిగిన ఆదాయం.పండుగ సమయంలో అవసరాలకు అనుగుణంగా బస్సు సర్వీసులను నడిపితే సంస్థకు ఆదాయం పెరగడంతోపాటు మెరుగైన రవాణా సౌకర్యం కలిగిందని ప్రయాణికులు సంతృప్తి వ్యక్తం చేశారు. అవసరమైన రూట్లలో సర్వీసులను పెంచడం, డిపోల స్థాయిలో సమన్వయంతో పనిచేయడం వల్లే ఈస్థాయిలో ఆదాయం సాధ్యమైందని వరంగల్ రీజినల్ మేనేజర్ భవానిప్రసాద్ పేర్కొన్నారు. రాబోయే పండుగలు, సెలవుల సమయంలోనూ ఇదేత రహాలో ముందస్తు ప్రణాళికతో సర్వీసులు నిర్వ హించేందుకు అధికారులు, ఆర్టీసీ సిబ్బంది సమ న్వయంతో ముందుకెళ్తామని ఆర్ఎం తెలిపారు.

## నీటి పంపకాల్లో కుదరని ఏకాభిప్రాయం మరోసారి వాయిదా పడ్డ కృష్ణాబోర్డు సమావేశం




**హైదరాబాద్ :**కృష్ణాబోర్డు పరిధిలో నీటి పంపకాల విషయంలో శుక్రవారం జరిగిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఈఎన్సీల సమావేశం మరోసారి వాయిదా పడింది. ఈ సమావేశంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోకుండానే సెప్టెంబర్ నాలుగో వారంలో మరోసారి కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ పూర్తి స్థాయి నిర్వహించి నీటి వాటాల విషయంలో నిర్ణయం తీసుకోనుంది.50 శాతం వాటా అడిగాం : తెలంగాణ ఈఎన్సీ రమేశ్ బాబుఈ సందర్భంగా తెలంగాణ తరుఫున పాల్గొన్న ఈఎన్సీ సభ్యుడు రమేష్ బాబు ( మాట్లాడుతూ తాగునీటిపై త్రిసభ్య కమిటీ సమావేశంలో చర్చ జరిగిందని వివరించారు. ఎల్ నినో ఉన్నందున తాగునీటి కోసం చేరో 50శాతం వాటా తీసుకోవాలని తెలంగాణ కోరగా ఏపీ పాత పద్ధతిన 66:34 వాటా లెక్కన పంపిణి చేయాలని డిమాండ్ చేసిందని వెల్లడించారు. 66:34 నిష్పత్తి డిమాండ్ ను మూడేళ్లుగా తాము అంగీకరించడం లేదని తెలిపారు.ఇప్పటికే పోతిరెడ్డిపాడు నుంచి ఏపీ నిబంధనలకు విరుద్ధంగా నీళ్లను తీసుకపోతోందని, ఇప్పుడు వెలిగొండ నుంచి కూడా నీరు తీసుకుంటున్నారని వివరించారు. మొత్తం తెలంగాణ 200 టీఎంసీలు, ఏపీ 100 టీఎంసీలను అడిగిందని అన్నారు.సెప్టెంబర్ నాలుగో వారంలో జరిగే బోర్డు సమావేశంలో పూర్తి స్థాయిలో చర్చిస్తామని పేర్కొన్నారు.తెలంగాలో అవసరం లేకున్నా శ్రీశైలం వద విద్యుత్ ఉత్పత్తి : ఏపీ ఈఎన్సీ నరసింహమూర్తిఏపీ ఈఎన్సీ సభ్యుడు నరసింహమూర్తి మాట్లాడుతూ త్రిసభ్య కమిటీ సమావేశంలో ఏకాభిప్రాయం కుదరలేదన్నారు. 66:34 నిష్పత్తిలో ఏపీ, తెలంగాణకు నీటి విడుదల ఉత్తర్వులు ఇవ్వాలని కోరామని తెలిపారు. ఎల్ నినో ఉన్నందున తాగునీటి కోసం 50:50 నిష్పత్తిలో ఇవ్వాలని తెలంగాణ కోరిందని, వచ్చే ఆగస్టు వరకు 104 టీఎంసీలు కావాలని కోరామని వివరించారు. తెలంగాణ 200 టీఎంసీలు కావాలని కోరిందని, ఆ ప్రతిపాదన సహేతుకం కాదని చెప్పామని వెల్లడించారు.తెలంగాణ అవసరం లేకున్నా శ్రీశైలం వద్ద విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని సమావేశంలో ఆరోపించామన్నారు.

# కూకట్‌పల్లి జేఎన్టీయూలో ఘర్షణ.. 8 మంది విద్యార్థుల అరెస్ట్: డీసీపీ




హైదరాబాద్: కూకట్‌పల్లిలోని జేఎన్టీయూలో విద్యార్థుల మధ్య ఘర్షణ తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. గురువారం రాత్రి నిర్వహించిన తీజ్ వేడుకల్లో ఓ విద్యార్థిపై పలువురు దాడి చేశారు. అనంతరం గౌతమి, మంజీరా హాస్టళ్లలో విద్యార్థులు పరస్పరం దాడులకు దిగడంతో జేఎన్టీయూ ప్రాంగణం రణరంగంగా మారింది.ఈ ఘటనలో పలువురు విద్యార్థులు గాయపడగా, వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న కేపీహెచ్?బీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. ఘర్షణకు దారి తీసిన కారణాలు, ఘటనలో పాల్గొన్న విద్యార్థుల వివరాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు. స్టూడెంట్ యూనియన్ల పేరుతో కొంతమంది రౌడీయిజం చేస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.”కొందరు వ్యక్తులు మద్యం సేవించి జేఎన్?టీయూ మెయిన్?గేట్? సెక్యూరిటీ గార్డులతో కర్రలు లాక్కొని దుర్గాప్రసాద్ అనే విద్యార్థిని తీవ్రంగా గాయపరిచారు. ఈ విషయం గురించి సంబంధిత అధ్యాపకులకు ఫోన్? చేసి చెప్పాం. కానీ వారు నిర్లక్ష్యంగా కాల్?కట్? చేశారు. దాదాపు 15 మంది దాకా ఉన్న ఓ గ్రూప్? గదుల్లో ఉండే స్టూడెంట్స్?ను బయటకు లాక్కొచ్చి మరీ విచక్షణా రహితంగా దాడి చేసింది. ఈ గ్రూప్?లో ఉన్నవారు స్టూడెంట్స్ ఆర్గనైజేషన్? పేరుతో రౌడీయిజం, గుండాయిజం చేస్తున్నారు. వీరిపై జేఎన్?టీయూ మేనేజ్?మెంట్? వెంటనే చర్యలు తీసుకోవాలి” – జేఎన్?టీయూ విద్యార్థులు”కూకట్ పల్లి జేఎన్టీయూలో గత రాత్రి తీజ్ వేడుకల్లో విద్యార్థుల మధ్య ఘర్షణ జరిగింది. గౌతమి, మంజీరా హాస్టల్స్ ఉండే విద్యార్థులు కర్రలతో ఒకరిపై ఒకరు పరస్పరం దాడులు చేసుకున్నారు. ఇరువర్గాల విద్యార్థుల నుంచి ఫిర్యాదులు అందాయి. ఎనిమిది మంది విద్యార్థులను అదుపులోకి తీసుకున్నాం. ఘటనపై కేసులు నమోదు చేసి, సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేస్తున్నాం. ఘర్షణకు గల కారణాలు, బాధ్యులపై ఆరా తీస్తున్నాం. ఇద్దరు వ్యక్తులు మాట్లాడుకుంటున్న సమయంలో గొడవ పెరిగి గ్రూపు తగాదాగా మారినట్లు తెలుస్తోంది. జేఎన్టీయూ ప్రిన్సిపల్, వార్డెన్స్?తో మాట్లాడతాం. మద్యం మత్తులో ఉన్న ఓ విద్యార్థి బయట తాగి వచ్చాడా? లోపల తాగాడా అని విచారిస్తున్నాం” – రితిరాజ్, కూకట్?పల్లి డీసీపీ

## ఈ నెల 6న ఎర్రవల్లిలో బీఆర్ఎస్ పార్టీ శాసన సభా పక్ష సమావేశం



హైదరాబాద్: సెప్టెంబర్ 07 వ తేదీ నుంచి రాష్ట్ర శాసన సభ సమావేశాలు ప్రారంభం కానున్ననేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ శాసన సభా పక్ష సమావేశం నిర్వహించాలని పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయించారు. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 06 న ఎర్రవల్లి నివాసంలో మధ్యాహ్నం 1 గంటకు లంచ్ అనంతరం 2 గంటలకు పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులతో కూడిన సంయుక్త సమావేశం జరగనున్నది.ఈ సమావేశానికి హాజరుకావాలని పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సూచించారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసే అం శాలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించి పార్టీ శ్రేణులకు కేసీఆర్ దిశా నిర్దేశం చేయనున్నారు.

## సర్టిఫికెట్లు లేకున్నా అప్లై చేసుకోవచ్చు.. తెలంగాణలో కొత్త పింఛన్ దరఖాస్తుదారులకు ఉపశమనం




హైదరాబాద్:కొత్త పింఛన్ కోసం ఎదురుచూస్తున్న అర్హులకు తెలంగాణ ప్రభుత్వం ఊరటనిచ్చింది. దరఖాస్తు సమయంలో ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో లేకపోయినా.. వాటి కోసం ఎదురుచూడాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ముందుగా కొత్త పింఛన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వం, సెర్ప్ వెల్లడించింది. దీంతో సర్టిఫికెట్లు రావడంలో జాప్యం కారణంగా దరఖాస్తు గడువు మిస్ అవుతుందేమోనని ఆందోళన చెందుతున్న వారికి ఉపశమనం లభించింది.ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లో కొత్త పింఛన్ల కోసం దరఖాస్తుల ప్రక్రియ కొనసాగుతోంది. అయితే దివ్యాంగుల సర్టిఫికెట్లు, కులం, ఆదాయం, మరణ ధ్రువీకరణ పత్రాలు పొందడంలో ఆలస్యం జరుగుతున్నట్లు ప్రభుత్వానికి ఫిర్యాదులు అందాయి. రెవెన్యూ, తహసీల్దార్ కార్యాలయాలు, సదరం క్యాంపుల నుంచి సర్టిఫికెట్లు పొందేందుకు సమయం పడుతుండటంతో అర్హులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ నేపథ్యంలో సర్టిఫికెట్ల కోసం ఆగకుండా ముందుగా ఆన్‌లైన్‌లో లేదా నిర్దేశిత మీసేవా కేంద్రాల్లో కొత్త పింఛన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని సెర్ప్ స్పష్టం చేసింది. అయితే ఇక్కడే ఓ కీలక నిబంధన ఉంది.వెరిఫికేషన్‌లో మాత్రం తప్పనిసరిదరఖాస్తు చేసే సమయంలో ధ్రువీకరణ పత్రాలు లేకపోయినా ఫర్వాలేదు. కానీ అధికారులు దరఖాస్తును పరిశీలించే సమయంలో మాత్రం సంబంధిత సర్టిఫికెట్లను తప్పనిసరిగా సమర్పించాలి. కాబట్టి దరఖాస్తు చేసుకున్న తర్వాత అవసరమైన ధ్రువీకరణ పత్రాలను సిద్ధం చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.సెప్టెంబర్ 15 వరకు అవకాశం కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకునేందుకు సెప్టెంబర్ 15 చివరి తేదీగా అధికారులు ప్రకటించారు. అర్హత ఉన్న వారు ఇంకా దరఖాస్తు చేయకపోతే ఎలాంటి ఆలస్యం చేయకుండా గడువులోపు అప్లై చేసుకోవాలని సూచించారు. గడువు ముగిసిన తర్వాత వచ్చే దరఖాస్తులను పరిగణనలోకి తీసుకునే అవకాశం ని స్పష్టం చేశారు. దీంతో అర్హులైన పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

# స్థానిక ఎన్నికలే లక్ష్యం.. ఎన్డీయే సమన్వయ కమిటీ కీలక భేటీ



**అమరావతి:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఎన్డీయే కూటమి సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో భాగస్వామ్య పక్షాల సమన్వయ కమిటీ కీలక సమావేశం నిర్వహించింది. ఎన్నికల వ్యూహాలు, క్షేత్రస్థాయిలో అనుసరించాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఎన్నికల సన్నద్ధత, భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయం, నాయకులు-కార్యకర్తల మధ్య ఐక్యత వంటి అంశాలు ఈ భేటీలో ప్రధాన అజెండాగా ఉన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థుల విజయాన్ని లక్ష్యంగా చేసుకుని పక్కా కార్యాచరణతో ముందుకు సాగాలని నాయకులు నిర్ణయించారు. గ్రామ, మండల స్థాయిలలో కూటమి నేతలంతా సమన్వయంతో పనిచేయాలని తీర్మానించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించారు. భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసుకుని, ఐక్యంగా పనిచేయడం ద్వారా స్థానిక ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని నాయకులు పిలుపునిచ్చారు.

# మాషా అల్లా స్క్రబ్బర్ మోసం కేసు : విచారణకు 50 ప్రశ్నలు

**అమరావతి:** 'మాషా అల్లాహ్ స్క్రబ్బర్' మోసాల కేసులో ప్రధాన నిందితుడైన అంకుశం రాజా, అతని భార్య సుమ, పోలీసు విచారణ మొదటి రోజున ఏమీ మాట్లాడకుండా మౌనం వహించారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు ఆ దంపతులు సరైన సమాధానాలు ఇవ్వకుండా దాటవేసినట్లు సమాచారం. ప్రతి ప్రశ్నకు తనకు ఏమీ తెలియదని రాజా మొండిగా వాదించగా, మరికొన్ని ప్రశ్నలకు వారు మౌనంతోనే స్పందించారు. విచారణ కోసం దర్యాప్తు అధికారులు 50కి పైగా ప్రశ్నలతో కూడిన జాబితాను సిద్ధం చేసుకున్నారు. అయితే సిట్ దర్యాప్తులో సేకరించిన వివరాలను వారి ముందు ఉంచినప్పటికీ నిందితులు మాట్లాడేందుకు నిరాకరించడంతో, పెద్దగా పురోగతి లేకుండానే విచారణ మొదటి రోజు ముగిసింది. నోరు విప్పని అంకుశం : ప్రజలను నమ్మించి, స్క్రబ్బర్ ప్యాకింగ్ అంటూ పెట్టుబడులను భారీ స్థాయిలో పెట్టించి మోసం చేసిన మాషా అల్లా స్క్రబ్బర్ ప్రధాన నిందితులను పోలీసులు తొలి రోజు




విచారించారు. కానీ ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా వాటిని దాటవేసినట్లు సమాచారం. పోలీసులు అడిగన ఏ ప్రశ్నకైనా ఏమి తెలియదంటూ మొండిగా సమాధానావు ఇచ్చారు. ఇలా అడిగిన అన్ని ప్రశ్నలకు దాదాపు మౌనమే సమాధానమైంది. నిందితులను విచారించేందుకు 50కు పైగా ప్రశ్నలతో కూడిన ప్రశ్నావళిని విచారణాధికారులు సిద్ధం చేసుకున్నారు. సిట్ దర్యాప్తులో సేకరించిన సమాచారాన్ని వారి ముందు ఉంచి ప్రశ్నలు సంధించినా నోరు విప్పకపోవడంతో తొలి రోజు విచారణ అరకొరగానే ముగిసిందని సమాచారం. రూ.కోట్లు మోసం కేసులో నిందితులైన దంపతులను ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు 5 రోజుల పాటు పోలీస్ కస్టడీకి రెండో అదనపు జిల్లా జడ్జి కోర్టు న్యాయమూర్తి అనుమతించారు. విజయవాడ జిల్లా జైలులో ఉన్న వారిద్దరినీ పోలీసులు కస్టడీకి తీసుకుని ప్రభుత్వాసుపత్రికి వైద్య పరీక్షల నిమిత్తం తీసుకువెళ్లారు. అనంతరం సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. అధికారులు వారిని విడివిడిగా విచారించారు. నార్త్ ఏసీపీ సత్యానందం పర్యవేక్షించారు. మోసం ఎలా జరిగింది? ప్రజల నుంచి ఎంత సొమ్ము వసూలు చేశారు? ఆ సొమ్ము ఏం చేశారు? నిధుల మళ్లింపులో ఎవరెవరి పాత్ర ఉంది? ఇందులో ఇంకా ఎవరి పాత్ర అయినా ఉందా? తదితర విషయాలను అడిగారు. ఏ ప్రశ్న అడిగినా.. సరైన సమాధానం రాలేదు. మరో నాలుగు రోజుల కస్టడీ ఉండడంతో విచారణను మరింత కూలంకషంగా చేపట్టాలని దర్యాప్తు అధికారులు నిర్ణయించుకున్నారు. ఈ కేసులో మరికొందరి పాత్రపై పోలీసులకు సమాచారం ఉండడంతో శుక్రవారం జరిగే విచారణలో వాటిపై సమాధానాలు రాబట్టాలని భావిస్తున్నారు.

# జీఎస్ఎల్వీ-ఎఫ్17 రాకెట్ ప్రయోగం విజయవంతం- జియోసింక్రోనస్ కక్ష్యలోకి దేశ మొట్టమొదటి ఇమేజింగ్ శాటిలైట్

**శ్రీహరికోట:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ-ఇస్రో అద్భుత విజయాన్ని నమోదు చేసింది. శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ఇస్రో ప్రయోగించిన GSLV-F17 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. దేశంలోనే తొలిసారి జియో-ఆర్బిట్ కోసం ఉద్దేశించిన అత్యాధునిక ఎర్త్ అబ్జర్వేషన్ ఉపగ్రహం జూూా-05ను కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. వ్యవసాయం, విపత్తు నిర్వహణ వంటి రంగాల్లో రియల్ టైమ్ ఇమేజరీ అందించడంలో ఈ ఉపగ్రహం ఎంతో కీలకం కానుంది. రెండో లాంచ్ ప్యాడ్ నుంచి వేకువజామున 2గంటల 55నిమిషాలకు రాకెట్ అత్యాధునిక భూ పరిశీలన ఉపగ్రహం జూూా-05ను నింగిలోకి మోసుకెళ్లింది. సబ్-జియోసింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి ప్రవేశపెట్టింది. సుమారు 8నెలల విరామం తర్వాత ఇస్రో ఈ మిషన్‌ను చేపట్టింది. +ూాం సిరీస్‌లో ఇది 19వ రాకెట్ ప్రయోగం. 2,268 కిలోల బరువు ఉన్న జూూా-05 ఉపగ్రహం సరిహద్దు ప్రాంతాలను వేగంగా, స్పష్టంగా



కెమెరాలతో పరిశీలించనుంది. తుపానులు వరదలు, భూకంపాలను నిమిషాల వ్యవధిలోనే గుర్తించనుంది. ప్రకృతి విపత్తులపై ముందస్తు హెచ్చరికలను జారీ చేయనుంది. పంటల ఆరోగ్యం, భూ వినియోగంలో మార్పులను పరిశీలించనుంది. దేశ రక్షణరంగంలో ఈ ఉపగ్రహం కీలకం కానుంది. సరిహద్దుల సమాచారాన్ని రియల్ టైమ్‌లో సేకరించనుంది. వరుసగా ఎదురైన వైఫల్యాల తర్వాత ఇస్రో సాధించిన ఈ విజయం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పటివరకు చేపట్టిన 18 ప్రయోగాల్లో ఈ రాకెట్ 6సార్లు పూర్తిస్థాయి విజయాన్ని నమోదుచేయలేక పోయింది. 2021లో మిషన్ ప్రయోగం 307సెకన్ల తర్వాత క్రయోజెనిక్ అప్పర్ స్టేజ్‌లో తలెత్తిన సాంకేతిక లోపంతో విఫలమైంది. దానికి ప్రత్యామ్నాయంగా ఈ మిషన్‌ను విజయవంతంగా చేపట్టారు. అంతకుముందు ఈ ఏడాది జనవరి 12న 16ఉపగ్రహాలతో ప్రయోగించిన ూూాం-జ62 రాకెట్ కీలకమైన మూడోదశలో తలెత్తిన లోపం కారణంగా నిర్దేశిత కక్ష్యలోకి చేరలేకపోయింది. 2025 మే నెలలో చేసిన ూూాం-జ 61 ప్రయోగం కూడా మోటార్ కేస్‌లో ప్రెజర్ సమస్యల వల్ల సక్సెస్ కాలేదు. ఈ నేపథ్యంలో ఇస్రో సుదీర్ఘ విరామం తర్వాత రాకెట్ ప్రయోగం విజయవంతం చేసింది. తొలి మానవరహిత మిషన్‌ను ఈ ఆర్థిక సంవత్సరంలోనే మరోవైపు ప్రతిష్ఠాత్మక గగన్‌యాన్ ప్రాజెక్టులో భాగంగా తొలి మానవరహిత మిషన్‌ను ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రయోగించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎ.నారాయణన్ వెల్లడించారు. దీనికోసం వివిధ పరిశ్రమలు, ఇతర సంస్థలతో కలిసి ఇస్రో బృందం అత్యంత ప్రణాళికాబద్ధంగా, ముమ్మరంగా పనిచేస్తోందని తెలిపారు. ఈఓఎస్-05 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టాక ఇస్రో ఛైర్మన్ శాస్త్రవేత్తలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈఓఎస్-05 ప్రయోగం ద్వారా ఇస్రో తొలి విజయాన్ని నమోదు చేసిందని పేర్కొన్న ఆయన, కష్టానికి దక్కే ప్రతిఫలం మరింత కష్టపడటమేనని ఉద్ఘాటించారు. దేశ బహుళ అవసరాల నిమిత్తం భూమిని నిశితంగా పరిశీలించేందుకు 36,000 కి.మీ.లు జియో సింక్రనస్ ప్లాట్‌ఫారమ్‌లో ఉంచుతున్న మొట్టమొదటి ఉపగ్రహం ఇదే కావడం విశేషమని అన్నారు.

# గోవా గవర్నర్ స్థల వివాదంపై విచారణకు ఏపీ ప్రభుత్వం ఆదేశం

**విజయనగరం, సెప్టెంబర్ 4:** గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతి రాజు స్థలం వివాదంపై విచారణకు కూటమి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. విజయనగరం మున్సిపల్ పరిధిలోని మహారాజుపేట సౌత్ వార్డులో టౌన్ సర్వే నెంబర్ 569 లో 4 ఎకరాల 74 సెంట్లలో.. ఎకరా స్థలంలో వైసీపీ కార్యాలయాన్ని నిర్మించింది. ఈ వ్యవహారాన్ని అశోక్ గజపతిరాజు వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. తన స్థలంలో అక్రమంగా వైసీపీ కార్యాలయ నిర్మాణం చేపట్టారంటూ గత ఏడాది విజయనగరం కలెక్టర్‌కు ఆధారాలు సమర్పించారు. సదరు ఆధారాలను పరిశీలించిన కూటమి ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. అప్పటి ఎమ్మార్వో ప్రభాకర్ రావుపై విచారణకు ఆదేశాలు జారీ చేసింది. వారం రోజులలోపు ఆ వివరాలు అన్నీ ఇవ్వాలని జిల్లా ఉన్నతాధికారులను ప్రభుత్వం ఆదేశించింది.



# చంద్రబాబుతోనే సాగునీటి ప్రాజెక్టుల పూర్తి



**అమరావతి, సెప్టెంబర్ 4:** రాయలసీమను మొదలుకొని ఉత్తరాంధ్ర వరకు ఆర్థిక, సామాజిక పరంగా ఏపీని అగ్రభాగాన నిలిపేందుకు చంద్రబాబు శ్రమిస్తున్నారని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. (శుక్రవారం) మీడియాతో మాట్లాడుతూ... చంద్రబాబు ఎప్పుడు అధికారంలో ఉన్నా సాగునీటి రంగానికి కొత్త కళ వస్తుందని చెప్పుకొచ్చారు. ప్రాజెక్టుల పనులను పరుగులు పెట్టించే శక్తి ఆయనకు మాత్రమే ఉందన్నారు. రాయలసీమకు అదనపు జలాలు తీసుకురావాలనే ఆలోచన చేసింది ఎన్టీఆర్ అని... ఆయన ఆశలను ఆకాంక్షలను ఆచరణలో పెట్టిన వ్యక్తి చంద్రబాబు అని తెలిపారు. కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు మేలు కలిగించే హంద్రీనీవాకు రూ.8 వేల కోట్లు ఖర్చు చేసిన ఘనత చంద్రబాబుది అని కొనియాడారు. 2014-19లో రూ.12,441 కోట్లు రాయలసీమకు చంద్రబాబు ఖర్చు చేస్తే.. జగన్ రూ.2 వేల కోట్లు ఖర్చు చేశారన్నారు. 30 ఏళ్ల వెలిగొండ కలను సాకారం చేసి ప్రకాశం జిల్లాకు కృష్ణా జలాలు అందించిన నేత చంద్రబాబు అని అన్నారు. ఏ ప్రాంతంలో అయితే సాగు, తాగునీటికి ప్రజలు ఇబ్బంది పడుతున్నారో అటువంటి చోట గోదావరి, కృష్ణా జలాలను తరలించి ఆ ప్రాంతాల అభివృద్ధికి సీఎం పెద్దపీట వేస్తున్నారని అన్నారు. రాయలసీమ, కోస్తా, ఉత్తరాంధ్ర అయినా సాగునీటి ప్రాజెక్టుల పేరు చెప్పే నాయకుడు చంద్రబాబు అని.. సాగునీటి ప్రాజెక్టుల పేరు ఎత్తే హక్కు, అర్హత జగన్ రెడ్డికి లేదని ప్రభుత్వ విప్ విమర్శించారు. వెలిగొండకు రూ.5,233 కోట్లు చంద్రబాబు ఖర్చు చేస్తే... జగన్ ఖర్చు చేసింది కేవలం రూ.841 కోట్లు అని వెల్లడించారు. 55 శాతం పనులు చేసిన చంద్రబాబుది క్రెడిట్ చోరీనా... 8 శాతం పనులు చేసిన జగన్‌ది క్రెడిట్ చోరీనా అని ప్రశ్నించారు. రాయలసీమ లిఫ్ట్ పేరుతో తెలంగాణ వాసులకు రాయలసీమపై వ్యతిరేక భావన నింపిన దుర్మార్గుడు జగన్ అంటూ మండిపడ్డారు. నవ్యాంధ్రకు 512 టీఎంసీల కృష్ణా జలాలను సాధించి రాష్ట్రానికి తీసుకొచ్చిన నేత చంద్రబాబు అని అన్నారు. చంద్రబాబుది అని.. క్రెడిట్ చోరీ చేస్తోంది జగన్ అంటూ ఆరోపించారు.

# అక్షరాస్యతపై కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం

**అమరావతి:** ఏపీలో అక్షరాస్యత రేటు 2024లో 72.6శాతం నుంచి 2026 నాటికి 82.1శాతానికి పెరిగిందంటూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేసిన ప్రకటనపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు జగన్ తీవ్రంగా స్పందించారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని చూసి తాను దిగ్భ్రాంతికి గురయ్యానని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. 2026 క్యాలెండర్ సంవత్సరం ఇంకా పూర్తి కానందున, అక్షరాస్యతకు సంబంధించి ఏ అధికారిక సంస్థ కూడా గణాంకాలను విడుదల చేయలేదని జగన్ స్పష్టం చేశారు. కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖకు చెందిన ఎన్ఎస్ఎస్ఓ విడుదల చేసిన 'పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే' (పీఎల్ఎఫ్ఎస్) 2023-24 వార్షిక నివేదికను ఆయన ఉటంకించారు. దాని ప్రకారం.. 2023 జూన్



నుంచి 2024 జూన్ మధ్య కాలంలో ఏపీలో ఏడేళ్లకు పైబడిన వారిలో అక్షరాస్యత 72.6శాతంగా ఉందని, ఇదే 2018-19లో 69.1శాతంగా ఉండేదని గుర్తుచేశారు. అంతేకాకుండా, 2026 జులై 2న ప్రచురించిన పీఎల్ఎఫ్ఎస్ 2025 నివేదిక ప్రకారం.. 2025 జనవరి నుంచి 2025 డిసెంబర్ మధ్య కాలంలో రాష్ట్ర అక్షరాస్యత 71.4శాతంగా నమోదైందని తెలిపారు. వాస్తవాలు ఇంత స్పష్టంగా ఉన్నప్పుడు, ప్రభుత్వం తప్పుడు వాదనలతో ప్రజలను మభ్యపెట్టాలని చూడటం అత్యంత దురదృష్టకరమని జగన్ వ్యాఖ్యానించారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తగ్గి, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాలు పెరుగుతున్నాయని కేంద్ర విద్యాశాఖ కు చెందిన యూడీఐఎస్ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయని, ఇది ఆందోళన కలిగించే విషయమని జగన్ అన్నారు. ఆర్థికం గా వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్యను మరింత అందుబాటులోకి ఎలా తీసుకురా వాలనే దానిపై దృష్టి పెట్టాల్సింది పోయి, టీడీపీ కూటమి ప్రభుత్వం మోసపూరిత వ్యూహాలతో తప్పుడు ప్రచారాలు చేసుకోవడంలో నిమగ్నమై ఒదని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి తన శాఖపై ఎక్కువ సమయం కేటాయించాలి కానీ 'రెడ్ బుక్ గవర్నెన్స్' మీద కాదని లోకేశ్‌కు హితవు పలికారు.

# మున్సిపల్ కార్పొరేషన్లలో వార్డుల పునర్విభజన

**అమరావతి:** రాష్ట్రంలో మున్సిపల్ కార్పొరేషన్లలో వార్డుల పునర్విభజన ప్రక్రియ ప్రారంభమైంది. వార్డులను జనాభా పరంగా పునర్వి భజన చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ చర్యలపై హైకోర్టులో దాఖలైన వాజ్యాలను కొట్టేయడంతో ప్రభుత్వం దీనిపై ముందడుగు వేసింది. రాష్ట్రంలో మున్సిపల్ కార్పొరేషన్లలో వార్డుల పునర్విభజనకు పురపాలక శాఖ డైరెక్టరేట్ షెడ్యూల్ ప్రకటించింది. 2011 జనాభా లెక్కల ఆధారంగా జరిగే ఈ పునర్విభజనపై ఈనెల 14న గెజిట్ నోటిఫికేషన్ వెలవరించనున్నారు. రాష్ట్రంలో మున్సిపల్ కార్పొరేషన్లలో వార్డుల పునర్విభజన ప్రక్రియ ద్వారా జనాభా పెంపుదల ఉంటుంది. దీనికి సంబంధించి ఇప్పటికే ప్రతిపాదనలను పంపాల్సిందిగా కార్పొరేషన్లకు పురపాలకశాఖ డైరెక్టరేట్ ఆదేశాలు జారీ చేసింది. దీనిపై గురువారం రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలు, పిటిషన్లను డిస్మిస్ చేసింది. ఆ తర్వాత పురపాలకశాఖ తన కార్యాచరణను వేగవంతం చేసింది. దీనికి సంబంధించి ఇవాళే ప్రతిపాదనలు పంపాల్సిందిగా కార్పొరేషన్లకు పురపాలక శాఖ డైరెక్టరేట్ ఆదేశాలు జారీ చేశారు. ప్రతిపాదనలపై రేపటి నుంచి ఈనెల 11 వరకు 7 రోజుల పాటు అభ్యంతరాలు, సూచనల స్వీకరించనున్నట్లు పురపాలకశాఖ పేర్కొంది. వీటి పరిశీలన తర్వాత మున్సిపల్ కార్పొరేషన్ల నుంచి




వచ్చే తుది ప్రతిపాదనలను ఈనెల 12న పురపాలక శాఖ డైరెక్టరేట్‌కు సమర్పిస్తారు. ఈనెల 13న డీలిమిటేషన్ వార్డుల ప్రకటనకు డైరెక్టర్ పరిశీలన తర్వాత ఆమోదం తెలపనున్నారు. ఈనెల 14న ఏపీ గెజిట్‌లో వార్డుల డీలిమిటేషన్ ప్రకటన వెలువడనుంది. 2011 జనాభా లెక్కల ఆధారంగా వార్డుల నిర్ణయముంటుంది. ఈమేరకు జీవీఎంసీ, విజయవాడ, గుంటూరు, నెల్లూరు కార్పొరేషన్లకు పురపాలక శాఖ డైరెక్టరేట్ ఆదేశాలు జారీ చేశారు. కర్నూలు, తిరుపతి, కడప, ఏలూరు, అనంతపురం, ఒంగోలు, చిత్తూరు, మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్లకు ఆదేశాలు వెళ్లాయి. ప్రభుత్వం మార్గదర్శకాలను అనుసరించాలని స్పష్టం చేసింది. ఈ ఏడాది మార్చిలో ప్రభుత్వ ఉత్తర్వులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత మున్సిపల్ డైరెక్టరేట్ ఆదేశాలను పరిగణనలోకి తీసుకుని, హైకోర్టు సూచనలను కూడా ఈ ప్రక్రియలో పాటించాలని వివరించింది.

# ఇంటింటికీ తెలుగుదేశం: 45 రోజుల లక్ష్యం ముందే పూర్తి.. కోటి కుటుంబాలను పలకరించిన టీడీపీ



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా, తెలుగుదేశం పార్టీ (టీడీపీ) చేపట్టిన బృహత్తర ప్రచార కార్యక్రమం 'ఇంటింటికీ తెలుగుదేశం -- 2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం' రికార్డు స్థాయిలో విజయవంతంగా కొనసాగుతోంది. 45 రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటినీ పలకరించాలనే లక్ష్యంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం, నిర్దేశిత గడువు కంటే ముందే కోటికి పైగా కుటుంబాలను సందర్శించి చారిత్రక మైలురాయిని అందుకుంది. ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరిస్తూనే, వారి సమస్యలను నేరుగా తెలుసుకోవడమే లక్ష్యంగా ఈ యాత్ర సాగింది. చారిత్రక విజయంపై టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. పార్టీ శ్రేణుల కృషిని అభినందిస్తూ ఆయన ప్రత్యేకంగా స్పందించారు. "ఇంటింటికీ తెలుగుదేశం-2026 కార్యక్రమం ద్వారా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా కోటికి పైగా ఇళ్లకు తీసుకెళ్లిన కార్యకర్తలు, నేతలకు హృదయపూర్వక అభినందనలు. ఇంటింటి పర్యటనల్లో ప్రజలను కలిసి, ప్రభుత్వ పథకాలను వివరించిన తీరు అద్భుతం. కేవలం సందర్శించడమే కాకుండా, ఆయా కుటుంబాల సమస్యలు, స్థానిక అవసరాలు, ప్రభుత్వ పథకాలపై వారి అభిప్రాయాలను తెలుసుకుని ం దృష్టికి తీసుకువచ్చిన తెలుగుదేశం కుటుంబానికి ధన్యవాదాలు" అని లోకేశ్ పేర్కొన్నారు.

Printed, Published & Owned by Rachakonda Printers & Publication's at P. Mahesh Goud Office address :-Dwaraka nagarRoad no:6 Plot : 101500079 RR dist, Hyderabad TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H. No:- 5-2-396 Venkateshwara colony Saheb nagar Rangareddy 500070 TELANGANA STATE. EDITOR : P. Mahesh Goud 9908 502 602 , PRGI NO:- TGTEL/26/A6429. EMAIL: youvavelugu@gmail.com https://epaper.yuvavelugu.com